రేపే పల్స్ పోలియో

● చుక్కల మందు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి



బాలానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న నిర్వహించే పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తయ్యాయని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. పద్మావతి, డా. శాలిని సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియజేశారు. బాలానగర్, కూకట్‌పల్లి రెండు మండలాలలో ఉన్న 51,299 మంది చిన్నారులకు(0-5సంవత్సరాల) పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13 సబ్ సెంటర్ల పరిధిలో మొత్తం 116 పోలియో కేంద్రాలు, 2 ట్రాన్సిస్ట్ కేంద్రాలు(జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ వద్ద) ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. చుక్కల మందులు వేసే ప్రక్రియ కోసం 11 మంది రూట్ సూపర్‌వైజర్లు, ఒక మొబైల్ టీం, 146 మంది ఆశా వర్కర్లు, 55 మంది అంగన్ వాడీ సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం పల్స్ పోలియో అనంతరం సోమవారం నుంచి బుధవారం వరకు(3 రోజులు) తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కల మందులు వేయించుకోని చిన్నారులకు మందు వేస్తారని స్పష్టం చేశారు. ఈ అకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలీయో మహమ్మారిని పారదోలేందుకు సహకరించాలని కోరారు.

ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం సభ్యులపై ఎమ్మెల్యే ఫైర్

● కమిటీని రద్దు చేసి అడహక్ కమిటీ ఏర్పాటు చేయలని బస్తీ పెద్దలకు సూచన

● పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడమే కారణం

బాలానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ సంక్షేమ సంఘం కమిటీ రద్దయ్యింది. కమిటీలోని జనరల్ సెక్రెటరీ, కోశాధికారి తమ పదవులకు రాజీనామ చేయడంతో కమిటీని రద్దు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కమిటీ సభ్యులు, బస్తీ పెద్దలు ఎమ్మెల్యే కృష్ణారావును శుక్రవారం క్యాంపు కార్యలయంలో కలవగా సభ్యుల తీరుపై ఎమ్మెల్యే మండిపడినట్లు సమాచారం. బస్తీ సంక్షేమానికి కృషి చేయాల్సిన సభ్యులు అక్రమాలకు పాల్పడినట్లు బస్తీవాసుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో బస్తీ పెద్దలతో ఈ విషయమై ఎమ్మెల్యే చర్చించి కమిటీని రద్దు చేయాలని సూచించినట్లు బస్తీ పెద్ద ఒకరు ఆంధ్రజ్యోతికి తెలియజేశారు. దశాబ్దాల కాలం నుంచి బస్తీలో గుడిసెలు వేసుకుని ఉన్న వారికి కాకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి బస్తీలో ఉన్న స్థలాలు కేటాయించి, వారి నుంచి పెద్దమొత్తంలో దండుకుని చేతివాటం చూపించినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో పాత, కొత్త కమిటీ సభ్యులపై ఎమ్మెల్యే మండిపడినట్లు తెలుస్తోంది. కొత్త కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించకుండా మొదట బస్తీలో ఉన్న పెద్దలు, అన్ని కుల సంఘాల సభ్యులతో చర్చించి అడహక్ కమిటీని ఏర్పాటు చేసి బస్తీలోని నివాసితులు, కేటాయించిన ఇండ్లు, ఒక్కొక్కరికి ఎన్ని ప్లాట్లు కేటాయించారు, ఇంకెంత మందికి ఇవ్వాల్సి ఉంది తదితర వివరాలన్నింటినీ సేకరించి వారం రోజుల్లో తనకు అందజేయాలని ఎమ్మెల్యే బస్తీ పెద్దలకు సూచించారు. దీంతో ఇందిరానగర్‌లో ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

'బీసీలకు న్యాయం చేస్తుంటే నిందలా?'



గాదె శివచౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ నిందలు వేయడం ఏంటని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ యువనాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. బీసీలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ప్రయత్నాల్లో బీసీలు పావులు కావొద్దన్నారు. దేశంలోనే తొలిసారిగా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్‌రెడ్డి అనే విషయం మరువకూడదన్నారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

పట్టపగలూ వీధి దీపాల వెలుగులు

కూకట్‌పల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో చాలా చోట్ల వీధీ దీపాలు పట్టపగలే వెలుగుతూ కనిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే వారు కరువైనారు. కూకట్‌పల్లి పరిధిలోని పలు డివిజన్‌లలో ఉన్న వీధీ దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయని పలు కాలనీలవాసులు వాపోతున్నారు. అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కూకట్‌పల్లి దయార్‌గూడ అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు చేయాలి

● కార్పొరేటర్ సబీహా బేగం



రాజాసింగ్‌పై ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం అల్లాపూర్ పీఎస్ సీఐ వెంకటరెడ్డిని శుక్రవారం కలిశారు. గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ ఇటీవల మహమ్మద్ ప్రవక్త పట్ల చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు సోషల్ మీడియా ద్వారా ప్రచారం అవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందని ఆమె ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జావీదుద్దీన్, అబ్దుల్ హమీద్, సయ్యద్ నజీర్, ఇస్మైల్, మహమ్మద్ నూర్ఖాన్, మోయిజ్, సలీం, ఉస్మాన్, ఖదీర్, అమీర్, జుబేర్ పాల్గొన్నారు.

మట్టిని తరలించండి



ట్రెంచ్ నుంచి తీసిన మట్టి కుప్ప

అల్లాపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ ఆంధ్రబ్యాంక్ వీధిలోకి వరద నీరు రాకుండా ఏర్పాటు చేసిన ట్రెంచ్ మట్టితో నిండి ప్రయోజనం లేకుండా పోయింది. ఫిర్యాదు అందుకున్న సిబ్బంది ట్రెంచ్‌ను శుభ్రం చేశారు. అందులో నుంచి వెలికితీసిన మట్టిని ఫుట్‌పాత్‌పై వేశారు. రోజులు గడిచినా మట్టి కుప్పను తరలించడం లేదని, అలా వదిలేసిన మట్టి మళ్లీ ట్రెంచ్‌లోకే పడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి మట్టిని తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

శంకుస్థాపన సరే.. పనులెప్పుడు?

● అధ్వానంగా బోయిన్ చెరువు కట్ట రోడ్డు

● సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

● నెల రోజులు దాటినా ప్రారంభం కాని పనులు

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు

● పట్టించుకోని అధికారులు



అధ్వానంగా మారిన బోయిన్ చెరువు కట్ట రోడ్డు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్‌చెరువు కట్టపై సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ. కోటితో సీసీ రోడ్డు పనుల నిర్మాణం కోసం గత నెల 4న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. నెల రోజులు దాటినా పనుల జాడ కనిపించకపోవడంతో స్థానికులులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గణేష్ నిమజ్జనాలు, బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మల నిమజ్జనాల కోసం అధికారులు గుంతలమయంగా మారిన రోడ్డుపై తాత్కాలిక ఉపశమనం కోసం మట్టి కంకర పోయడంతో ఈ రోడ్డు మరింత దుర్భరంగా తయారయిందని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. అంజయ్యనగర్ ప్రజలకు చెరువుకట్ట రహదారి ఒక్కటే మార్గం కావడంతో బురదమయంగా మారిన రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. కేవలం కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, సకాలంలో రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



హస్మత్‌పేట్ నుంచి అంజయ్యనగర్ వెళ్లాలంటే చెరువు కట్ట రహదారి ఒక్కటే ఉంది. ఈ రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. వాహనాలపై వెళ్లాలంటే పడిపోతామని భయంగా ఉంది. నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం ఎందుకో తెలియడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేస్తే బాగుంటుంది.

- మక్కల సత్యనారాయణ, బోయినపల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్

పనులు ప్రారంభించాం

చెరువు కట్టపై బురదమయమైన రోడ్డు సమస్యను పరిష్కరించేందు తగిన చర్యలు చేపడుతున్నాం. ఎన్ని సార్లు కాంక్రిట్ వేసినా పరిస్థితి అలానే ఉంటుంది. ఒక వైపు నుంచి రోడ్డు పనులు మొదలు పెట్టాం. త్వరలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- డివిజన్ ఏఈ గుడిమల్ల ఆశ

పండుగలు స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలి



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్



వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు బాబురావు, శ్రావణ్‌కుమార్

ఫతేనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): హిందూ ముస్లిం అనే తేడా లేకుండా పండుగలను స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలకు సూచించారు. గురువారం రాత్రి ఫతేనగర్ డివిజన్ గౌతమీనగర్‌లో అరబ్‌షా బాబా దర్గా వద్ద నిర్వహించిన ఉర్సు వేడుకల్లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో పండుగలు ఏవైనా ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే వారని, ఇప్పుడు ప్రజల్లో ఆ సంతోషమే కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, ఈ గెలుపుతో కాంగ్రెస్ భవిష్యత్తు తేలిపోతుందన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ముగిశాయి. శుక్రవారం మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. చివరి రోజు మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. కమ్యూనిటీలోని నివాసితులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లూరు కృష్ణమూర్తి, చోళ రాజేశ్వరరావు, డీడీ రెడ్డి, శైలేష్ తివారి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్



నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా, పాదచారులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి ఆర్‌సీ పురం, మియాపూర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి, నార్సింగి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీసులు ఆక్రమణలను తొలగించే పనులు చేపట్టారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రధాన రహదారులు, ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతున్న ప్రాంతాల్లో అక్రమంగా నడుపుతున్న స్టాల్స్, రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు, నిర్మాణ సామగ్రిని తొలగిస్తున్నారు. వాణిజ్య సంస్థలు, దుకాణదారులు రోడ్డు మీద వస్తువులు పెట్టడం, ఫుట్‌పాత్‌ను ఆక్రమించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌కు వచ్చే ప్రధాన రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్యలు తీవ్ర కావడంతో రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేసి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. రోడ్ల వెంబడి ఆక్రమణలతోనే తరచూ రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిలిచిపోవడానికి కారణాలవుతున్నాయని, ఇకపై ఆక్రమణలను సహించబోమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఐటీ కారిడార్ పరిధిలో తరచూ ఆక్రమణలపై తనిఖీలు కొనసాగుతాయన్నారు. పాదచారుల హక్కులను కాపాడాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆక్రమణలపై ప్రజల నుంచి సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

ప్రజా సమస్యలపై పోరాడాలి



నియామకపత్రాలు అందజేస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలని బీజేపీ నేత రవికుమార్‌యాదవ్ సూచించారు. శుక్రవారం కొండాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ అనుబంధ సంస్థల మోర్చాల నియామకాలు చేపట్టారు. కొత్తగా నియమితులైన అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో సుమారు 600 మంది ప్రజలను నేరుగా కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం కృషిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేద్దామన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా మాధవి నియమితులయ్యారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సత్యవాణి, బీజేవైఎం అధ్యక్షుడిగా మహేష్, డివిజన్ కోశాధికారిగా అజయ్, ఉపాధ్యక్షుడిగా వికాస్, గౌతంగౌడ్, జనరల్ సెక్రటరీగా అరవింద్ నియమితుయ్యారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 45, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 47, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 60, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 60, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.55, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ఇందిరమ్మ క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న శేరి సతీష్‌రెడ్డి

పేదల ఆకలి తీర్చేందుకే ఇందిరమ్మ క్యాంటీన్లు

● కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ క్యాంటీన్‌లు పేద ప్రజల ఆకలి తీరుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని ఇందిరమ్మ క్యాంటీన్‌లో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. అన్నం, పప్పు, కూర, పచ్చడి ఎలా ఉన్నాయంటూ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే టిఫిన్ కూడా అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ క్యాంటీన్‌ల ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం పెట్టాలని ఆదేశించారని, అందుకు అనుగుణంగా ఇక్కడ ఏర్పాట్లు, రుచి, శుభ్రత గురించి తెలుసుకునేందుకు సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేశామన్నారు. తక్కువ ధరకు కడుపు నిండా భోజనం పెట్టడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ నాయుడు, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, మేకల మైఖేల్, ఫణీంద్ర, రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో నేషన్స్ బెనిఫిట్స్‌తో కలిసి ఉచిత రజోనివృత్తి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీఈవో డా.యోబు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హాస్పిటల్ నాలుగో అంతస్తులో శిబిరం ఉంటుందన్నారు. జీవనశైలి వైద్యంపై డాక్టర్లు విపులంగా వివరిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ పొలిటికల్ ఫ్లెక్సీలు

● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలో రాజకీయ నాయకులకు మహనేతల పట్ల ఎంత గౌరవం, చిత్తశుద్ధి ఉందో హస్మత్‌పేట చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసి ఫ్లెక్సీలను చూస్తే అర్థమవుతోంది. ఒక పార్టీ అని కాకుండా అన్ని పార్టీల నేతలు తమ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై స్థానికులు, దళిత సంఘాల నాయకులు మండిపడుతున్నారు. హస్మత్‌పేట చౌరస్తా వద్ద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కనపడకుండా కొందరు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన తీరుపై వారంతా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఫ్లెక్సీలు అలానే ఉన్నప్పటికీ జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలు కట్టకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రేపు సైబరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రేస్ క్యాన్సర్ రన్ నేపథ్యంలో ఈ నెల 12న సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 నుంచి 8.30 గంటల మధ్య గచ్చిబౌలి ప్రధాన స్టేడియం వైపు వచ్చే దారుల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని తెలిపారు. ఆంక్షల నేపథ్యంలో ఈ మార్గంలో వచ్చే వాహనదారులు తమ ప్రయాణాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లేలా చూసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

మళ్లీ రోడ్డెక్కిన తోపుడు బండ్లు

● షరా మామూలుగా ఫుట్‌పాత్ వ్యాపారాలు

● వాహనదారులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా ఏ మాత్రం కనిపించడం లేదు. ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలతో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు చేసిన హడావిడి మున్నాళ్ల ముచ్చటే అన్న విధంగా తయారైందని చెప్పవచ్చు. రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ కమాన్ వరకు మళ్లీ తోపుడు బండ్లు జాతీయ రహదారిపై ఎప్పటిలాగే తిరుగుతున్నాయి. ఇక రెమెడీ నుంచి జేఎన్‌టీయూ చౌరస్తా వరకు ఫుట్‌పాత్ వ్యాపారాలు మళ్లీ తెరుచుకున్నాయి. దీంతో ఆయా మార్గాల ద్వారా వచ్చే వాహనదారులకు ఫ్రీ లెఫ్ట్ తీసుకునే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. జాతీయ రహదారి కావడం, దానికి తోడు ఆ రెండు చోట్ల రద్దీ ఉండటంతో ప్రతిరోజూ సమస్య తలెత్తుతోంది. ఇక కేపీహెచ్‌బీ మీ సేవా రోడ్డు చికెన్ పకోడీ సెంటర్, ఏడో ఫేజ్ పూల మొక్కలు, జేఎన్‌టీయూ టూ శ్రీసాయినగర్ ఫుట్‌పాత్, నెక్సస్ మాల్ టూ గోకుల్ చౌరస్తా వరకు, టెంపుల్ బస్టాపు నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు వెనుకంజ వేస్తున్నారు. దీంతో ఆయా మార్గాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహనదారుల కష్టాలు వర్ణనాతీతమని చెప్పవచ్చు.

కేసులు నమోదు చేస్తున్నాం

రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ వైపు జాతీయ రహదారిపై తోపుడు బండ్ల వ్యాపారుల వల్ల వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే అక్కడ 17 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. తాము పేదలమని, రోజంతా పండ్లు అమ్ముకుంటేనే కుటుంబం బతుకుతుందని చెప్పడంతో మరుసటిరోజు బండ్లను ఇచ్చాం. ఆ మార్గంలో వ్యాపారాలు చేయకుండా గట్టిగానే వార్నింగ్ ఇచ్చాం. నిబంధనలు అతిక్రమిస్తే మరోసారి వారిపై కఠినంగా వ్యవహరించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూస్తాం.

- ముత్తుయాదవ్, ఎస్‌హెచ్‌వో, కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్



రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ కమాన్‌కు వెళ్లేదారిలో తోపుడు బండ్లు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డి

వరద నీటి కాల్వ పనుల పరిశీలన

మియాపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): వరద నీటి కాల్వ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులను కోరారు. పటేల్ చెరువు నుంచి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టిన వరద నీటి కాలువ పనులను శుక్రవారం ఎస్ఎన్‌డీపీ అధికారులు, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డితో లి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వరనీటి కాల్వల నిర్మాణంతో ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని, మియాపూర్, చందనగర్ పరిధిలోని కాలనీల వాసులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ డీఈ ధీరజ్, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

రాయదుర్గం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతపై విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన కలిగి వుండాలని గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు గచ్చిబౌలిలోని నాగార్జున హైస్కూల్‌లో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, చట్టాలు పాటించడం, సిగ్నల్స్ ప్రాముఖ్యత, పాదచారులు దాటే మార్గాల వినియోగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు సైబరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రేస్ క్యాన్సర్ రన్ నేపథ్యంలో ఈ నెల 12న సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 నుంచి 8.30 గంటల మధ్య గచ్చిబౌలి ప్రధాన స్టేడియం వైపు వచ్చే దారుల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని తెలిపారు. ఆంక్షల నేపథ్యంలో ఈ మార్గంలో వచ్చే వాహనదారులు తమ ప్రయాణాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లేలా చూసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

కట్టమైసమ్మ దేవికి ప్రత్యేక పూజలు



పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

చందానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శివాజీనగర్‌లోని కట్టమైసమ్మ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పంచామృతాభిషేకాలు, అర్చనలు, హోమం, కుంకుమార్చన తదిరత పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఉరిటి వసుంధర వెంకట్రావు దంపతులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చందానగర్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి దినపత్రికలో రోడ్డు పొడవునా చెత్త కుప్పలు అనే శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు స్పందించారు. పాపిరెడ్డినగర్ కాలనీకి వెళ్లే రహదారి చాకలి చెరువు సమీపంలో రోడ్డు పొడవునా ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

'రిజర్వేషన్ ఆశ చూపి ఓట్లు దండుకునే యత్నం'



హైదర్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఆశచూపి ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ మొసలికన్నీరు కారుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లు, ఆర్డినెన్స్ రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉండగా హడావిడిగా జీవో నంబర్ 9 ద్వారా రిజర్వేషన్ కల్పిస్తామని బీసీలను మోసం చేశారని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేయకుండా, బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన ఆర్డినెన్స్ బిల్లులు చట్టరూపం దాల్చక ముందే జీఓ ద్వారా 42శాతం రిజర్వేషన్ ఎలా సాధ్యమని న్యాయస్థానం ప్రశ్నించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సూచనలు పట్టించుకోకుండా జీవో రూపొందించి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.



మల్కాం చెరువు వద్ద రోడ్డును పరిశీలిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

రాయదుర్గం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మల్కాం చెరువు నుంచి దాబా సర్కిల్ జంక్షన్ వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు దాబా సర్కిల్ వద్ద రోడ్డు అభివృద్ధి పనుల ప్రణాళికలను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి జాయింట్ సీపీ గజరావు భూపాల్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయిమనోహర్, అడిషన్ డీసీపీ హన్మంతరావు, ఏసీపీ చంద్రశేఖర్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సదర్భంగా ఈ రహదారిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు విస్తరణ వేగంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

నేడు, రేపు సైకిల్ రైడ్, మారథాన్

గచ్చిబౌలి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని బొటానికల్ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో సైకిల్‌రైడ్, మారథాన్ శని, ఆదివారం నిర్వహించనున్నట్లు బొటానికల్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ శుక్రవారం ఓ ప్రటకనలో తెలిపింది. గార్డెన్‌కు వచ్చే వారు వాహనాలను ఇష్టానుసారం రోడ్డు పక్కన పార్కు చేస్తున్నారని, దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. వాకర్స్ తమ వాహనాలను బొటానిల్ గార్డెన్ పార్కింగ్ స్థలంలోనే పార్కు చేయాలని సూచించారు.

ముందుకు సాగని పనులు

- మధ్యలోనే నిలిచిపోయిన నాలా విస్తరణ పనులు
- ఇబ్బందులు పడుతున్న సాయిమారుతీ ఎన్‌క్లేవ్‌వాసులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చందానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సాయిమారుతీ ఎన్‌క్లేవ్‌లో నాలా విస్తరణలో పనుల్లో నిర్లక్ష్యం తాండవిస్తుంది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చందానగర్ డివిజన్ సాయిమారుతి ఎన్‌క్లేవ్‌లో వర్షాకాలం ప్రారంభం కాక ముందే విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. కొంత వరకు పనులు చేసి గుంతలు తవ్వి వదిలేశారు. ఎగువ ప్రాంతమైన ఇందిరానగర్ ఓపెన్ నాలా నుంచి తారానగర్ రోడ్డు వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మించాల్సి ఉండగా కొంత వరకు పనులు చేసి వదిలేశారు. హుడాకాలనీ ఫేజ్1, 2, ఇందిరానగర్, శాంతినగర్, టెలిఫోన్‌కాలనీ, వెంకటాద్రినగర్ కాలనీల నుంచి మురుగునీరు వచ్చి తారానగర్ బీహెచ్ఈఎల్ చౌరస్తా వద్ద పెద్ద నాలాలో కలుస్తుంది. బాక్స్ డ్రెయిన్ నిర్మాణం కోసం తవ్విన గుంతల్లో మురుగునీరు చేరడంతో కాలువను తలపిస్తుంది. అంతేకాకుండా ఈ ప్రాంతం దుర్గందంగా మారింది. డ్రైనేజీ మురుగు నీటితో వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వాహనదారులకు ఇబ్బందులు

తారానగర్, లింగంపల్లి, సిటిజన్‌కాలనీ, పాపిరెడ్డికాలనీ, సందయ్యనగర్, సురభీకాలనీ, రాజీవ్‌గృహకల్ప, స్వగృహ తదితర కాలనీలకు చెందిన వారు చందానగర్‌కు వెళ్లాలంటే సాయిమారుతి కాలనీ నుంచి వెళ్లాల్సి ఉంది. అయితే నాలా నిర్మాణం కోసం గుంతలు తవ్వడంతో ప్రస్తుతం రాకపోకలు నిలిచిపోయాయి. బెల్ చౌరస్తా నుంచి చందానగర్ రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదని అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి పనుల్లో జాప్యంపై ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా త్వరితగతిన పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం



ఎగువ ప్రాంతం నుంచి మురుగునీరు వస్తుంది. నిర్మాణం కోసం తవ్విన గుంతలో మురుగు నిలవ ఉండడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో భరించలేని దుర్వాసన వస్తుంది. ఈగలు, దోమలకు స్థావరంగా మారింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

\- సాయిరాం, సాయిమారుతి కాలనీ



బాక్స్ డ్రెయిన్ నిర్మాణం కోసం తవ్విన గుంతలు

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి



నియామకపత్రాలు అందజేస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో పదవులు పొందిన ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేయాలని బీజేపీ నేత రవికుమార్‌యాదవ్ సూచించారు. శుక్రవారం కొండాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ అనుబంధ సంస్థల మోర్చాల నియామకాలు చేపట్టారు. కొత్తగా నియమితులైన అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో సుమారు 600 మంది ప్రజలను నేరుగా కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం కృషిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేద్దామన్నారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా మాధవి నియమితులయ్యారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా సత్యవాణి, బీజేవైఎం అధ్యక్షుడిగా మహేష్, డివిజన్ కోశాధికారిగా అజయ్, ఉపాధ్యక్షుడిగా వికాస్, గౌతంగౌడ్, జనరల్ సెక్రటరీగా అరవింద్ నియమితుయ్యారు.

రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్



నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా, పాదచారులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి ఆర్‌సీ పురం, మియాపూర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి, నార్సింగి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీసులు ఆక్రమణలను తొలగించే పనులు చేపట్టారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రధాన రహదారులు, ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతున్న ప్రాంతాల్లో అక్రమంగా నడుపుతున్న స్టాల్స్ రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు, నిర్మాణ సామగ్రిని తొలగిస్తున్నారు. వాణిజ్య సంస్థలు, దుకాణదారులు రోడ్డు మీద వస్తువులు పెట్టడం, ఫుట్‌పాత్‌ను ఆక్రమించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌కు వచ్చే ప్రధాన రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్యలు తీవ్ర కావడంతో రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేసి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. రోడ్ల వెంబడి ఆక్రమణలతోనే తరచూ రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిలిచిపోవడానికి కారణాలవుతున్నాయని, ఇకపై ఆక్రమణలను సహించబోమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఐటీ కారిడార్‌లో తరచూ ఆక్రమణలపై తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆక్రమణలపై ప్రజల నుంచి సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

దీప్తిశ్రీ నగర్‌లో..

మియాపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఫుట్‌పాత్ ఆక్రమణలపై మియాపూర్ పోలీసులు దృష్టి పెట్టారు. ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపులో భాగంగా శుక్రవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు దీప్తిశ్రీ నగర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించుకొని దుకాణాలు నిర్వహించడంతో పాదచారులకు దారి లేక రోడ్డుపై నడుస్తున్నారు. ఈ కారణంగా వారు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అంతేకాకుండా ఈ దుకాణాల ముందు నిలిపిన వాహనాల కారణంగా రోడ్డు కుంచించుకుపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పండుగలు స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలి



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): హిందూ ముస్లిం అనే తేడా లేకుండా పండుగలను స్నేహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలకు సూచించారు. గురువారం రాత్రి ఫతేనగర్ డివిజన్ గౌతమీనగర్‌లో అరబ్‌షా బాబా దర్గా వద్ద నిర్వహించిన ఉర్సు వేడుకల్లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో పండుగలు ఏవైనా ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే వారని, ఇప్పుడు ప్రజల్లో ఆ సంతోషమే కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, ఈ గెలుపుతో కాంగ్రెస్ భవిష్యత్తు తేలిపోతుందన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ముగిశాయి. శుక్రవారం మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. చివరి రోజు మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. కమ్యూనిటీలోని నివాసితులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లూరు కృష్ణమూర్తి, చోళ రాజేశ్వరరావు, డీడీ రెడ్డి, శైలేష్ తివారి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

రేపే పల్స్ పోలియో

- చుక్కల మందు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి



బాలానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న నిర్వహించే పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తయ్యాయని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. పద్మావతి, డా. శాలిని సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియజేశారు. బాలానగర్, కూకట్‌పల్లి రెండు మండలాలలో ఉన్న 51,299 మంది చిన్నారులకు(0-5సంవత్సరాల) పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13 సబ్ సెంటర్ల పరిధిలో మొత్తం 116 పోలియో కేంద్రాలు, 2 ట్రాన్సిస్ట్ కేంద్రాలు(జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ వద్ద) ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. చుక్కల మందులు వేసే ప్రక్రియ కోసం 11 మంది రూట్ సూపర్‌వైజర్లు, ఒక మొబైల్ టీం, 146 మంది ఆశా వర్కర్లు, 55 మంది అంగన్ వాడీ సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం పల్స్ పోలియో అనంతరం సోమవారం నుంచి బుధవారం వరకు(3 రోజులు) తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కల మందులు వేయించుకోని చిన్నారులకు మందు వేస్తారని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో మహమ్మారిని పారదోలేందుకు సహకరించాలని కోరారు.



ఇందిరమ్మ క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న శేరి సతీష్‌రెడ్డి

పేదల ఆకలి తీర్చేందుకే ఇందిరమ్మ క్యాంటీన్లు

- కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ క్యాంటీన్‌లు పేద ప్రజల ఆకలి తీరుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని ఇందిరమ్మ క్యాంటీన్‌లో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. అన్నం, పప్పు, కూర, పచ్చడి ఎలా ఉన్నాయంటూ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే టిఫిన్ కూడా అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ క్యాంటీన్‌ల ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం పెట్టాలని ఆదేశించారని, అందుకు అనుగుణంగా ఇక్కడ ఏర్పాట్లు, రుచి, శుభ్రత గురించి తెలుసుకునేందుకు సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేశామన్నారు. తక్కువ ధరకు కడుపు నిండా భోజనం పెట్టడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.



అట్లతద్ది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

ఘనంగా అట్లతద్ది వేడుకలు

హైదర్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్, చుట్టుపక్కల కాలనీల మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన అట్లతద్ది కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. హిందూ పురాణాల్లో అట్లతద్ది పండుగకి విశేషమైన ప్రాధాన్యం ఉందన్నారు. దీనినే ఉయ్యాల పండుగని, గోరింటాకు పండుగని కూడా అంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధ్వానంగా ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల రోడ్డు



గుంతలతో అధ్వానంగా మారిన రోడు

హైదర్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరు నెలల క్రితం గతంలో ఉన్న సీసీ రోడ్డు తవ్వి డ్రైనేజీ పైపులైను వేసి వదిలేశారు. వర్షం పడినప్పుడు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.



ఇన్‌స్పెక్టర్ జానయ్యను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్ సభ్యులు

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

హైదర్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్ సభ్యులు శుక్రవారం సన్మానించారు. కాలనీలో ఉన్న హాస్టళ్లు, వాణిజ్య సముదాయాల వద్ద రోడ్డుపై నడిచేందుకు సైతం దారి లేకుండా ఏర్పాటు చేసస్తున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఇటీవల ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీసులు ప్రతిరోజూ రాత్రివేళ్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాలను క్రేన్ సహాయంతో పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్నారు. ఈ చర్యలతో పాదచారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చర్యలకు కృతజ్ఞతగా పలువురు మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ వీరన్న, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్యను కలిసి ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. మహిళా సిబ్బందికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్ చౌదరి, చెరుకూరి రవి, నాగేశ్వర్‌గుప్తా, ప్రసాద్, శివ, శివారెడ్డి, విశ్వనాథరాజు, సుబ్బారావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టు స్టేను నిరసిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపు మేరకు బీసీ సంఘం ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో మియాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద ఆందోళన చేపట్టిన బీసీ నాయకులు

\- మియాపూర్, (ఆంధ్రజ్యోతి)

శిక్షణతో పెరగనున్న ఉపాధి అవకాశాలు



శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న డాక్టర్ సుహాస్ దేశముఖ్

రాయదుర్గం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): వ్యక్తుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ సుహాస్ దేశముఖ్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ ఇండియా కళాశాలలో గ్రౌండ్‌వాటర్ రీచార్జీ టెక్నిక్స్‌పై మధ్యప్రదేశ్ ఇంజనీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుహాస్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ అనేది ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన విభిన్న పారిశ్రామిక వృత్తులలో శిక్షణ మార్గదర్శక సలహాలను అందిస్తుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న వెంకటేష్

చదువుతోనే లక్ష్య సాధన

దుండిగల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకున్నపుడే ఉన్నత స్థాయికి ఎదిగి, వారు అనుకున్న లక్ష్యాన్ని చేరతారని సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి. వెంకటేష్ అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ, హెచ్ఈసీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించారు. గతంలో జిల్లా అధికారి బి. వెంకటేష్ గ్రూప్-1 పోస్టుకు ఎంపికైనందుకు ఈ మెటీరియల్స్‌ను అందిచామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, అధ్యాపకులు ఉపేందర్, మనోహర్, అజిత్, సాయికృష్ణ, విజయలలిత, లావణ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణారెడ్డి

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో ప్రశ్నించే తత్వం చాలా మందిలో పెరిగిందని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) వారోత్సవాలు 2025లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీఐపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైట్ టు ఇన్ఫర్మేషన్- 2005 చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే ఫిర్యాదుదారులకు సరైన సమాధానం ఇవ్వగలమన్నారు. ఆర్టీఐ గురించి ఎంత తెలిసినా తక్కువేనని, ఆ యాక్టును తెలుసుకునేందుకు ప్రతి రోజూ శ్రమించాలన్నారు. ఆర్టీఐ అభ్యర్థనను ఓ అధికారి ఏవిధంగా పరిష్కరించాలి, పాటించాల్సిన నిబంధనలు ఏమిటనే అంశాలను మున్సిపల్ సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో అధికారులు తిరుపతి, రవి కుమార్, రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం చుట్టూ పొలిటికల్ ఫ్లెక్సీలు

● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలో రాజకీయ నాయకులకు మహనేతల పట్ల ఎంత గౌరవం, చిత్తశుద్ధి ఉందో హస్మత్‌పేట చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసి ఫ్లెక్సీలను చూస్తే అర్థమవుతోంది. ఒక పార్టీ అని కాకుండా అన్ని పార్టీల నేతలు తమ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై స్థానికులు, దళిత సంఘాల నాయకులు మండిపడుతున్నారు. హస్మత్‌పేట చౌరస్తా వద్ద డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం కనపడకుండా కొందరు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన తీరుపై వారంతా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఫ్లెక్సీలు అలానే ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబేడ్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలు కట్టకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ముగిశాయి. శుక్రవారం మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. చివరి రోజు మధ్యాహ్నం అన్నసమారాధన చేశారు. కమ్యూనిటీలోని నివాసితులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లూరు కృష్ణమూర్తి, చేళ రాజేశ్వరరావు, డీడీ రెడ్డి, శైలేష్ తివారి, చలపతి పాల్గొన్నారు.



వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

రేపు సైబరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రేస్ క్యాన్సర్ రన్ నేపథ్యంలో ఈ నెల 12న సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5.30 నుంచి 8.30 గంటల మధ్య గచ్చిబౌలి ప్రధాన స్టేడియం వైపు వచ్చే దారుల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని తెలిపారు. ఆంక్షల నేపథ్యంలో ఈ మార్గంలో వచ్చే వాహనదారులు తమ ప్రయాణాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లేలా చూసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

పేదల ఆకలి తీర్చేందుకే ఇందిరమ్మ క్యాంటీన్లు: శేరి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ క్యాంటీన్‌లు పేద ప్రజల ఆకలి తీరుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులోని ఇందిరమ్మ క్యాంటీన్‌లో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. అన్నం, పప్పు, కూర, పచ్చడి ఎలా ఉన్నాయంటూ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే టిఫిన్ కూడా అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.



మురుగు నీటిని పోయేలా చేస్తున్న జలమండలి సిబ్బంది

మురుగు నీటిని తొలగించిన అధికారులు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): 'రోడ్డుపై మురుగు నీటి మడుగు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి శుక్రవారం ప్రచురించిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. షాపూర్‌నగర్ నుంచి వెళ్లే పైప్‌లైన్ రోడ్డులో మురుగు నీరు పారుతున్న ప్రాంతంలో సిబ్బంది గల్పర్‌తో నీరు వెళ్లేలా చేశారు. అయితే, ఇది సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని స్థానికులంటున్నారు.

అధికారుల అలసత్వం వల్లే సమస్య..

ఇక్కడ ఉన్న వరద నీటి నాలాలో ఈ ప్రాంతంలోని ఇళ్లు, పరిశ్రమల మురుగు నీరు చేరుతోంది. దీంతో చెత్త, మట్టి పేరుకుపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఆ నాలాను శుభ్రం చేయాలనే ఆలోచన జీహెచ్ఎంసీ అధికారులకు రాకపోవడం ఆశ్చర్యకరం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు సంవత్సరాల తరబడి నాలాలో మట్టి పేరుకుపోయినా ఎందుకు తొలగించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు ఈ ప్రాంతంలోని నాలాను శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు.

కొత్త రోడ్డు వేయమంటే ఇదేం పని!

● రావినారాయణరెడ్డినగర్ వాసుల ఆగ్రహం

గాజులరామారం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్డు వేయంటే డ్రైనేజీల్లోంచి తీసిన పూడిక మట్టిని తెచ్చి రోడ్డుపై గుంతలను పూడుస్తున్నారని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాజులరామారం డివిజన్ రావినారాయణరెడ్డినగర్‌లో ఇటీవల రోడ్డు మధ్యలో తవ్వి బాక్స్ నాలాను నిర్మించారు. నాలాకు ఇరువైపులా గుంతలు ఏర్పడి రాకపోకలకు బస్తీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో బస్తీలో కొత్తగా సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు సీసీ రోడ్డు వేయడం లేదా గుంతల్లో ఇసుక లేదా మంచి మట్టిని తెచ్చి పోసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాల్సి ఉండగా, పనికి రాని పూడిక మట్టి తెచ్చిపోస్తున్నారు. దీంతో రోడ్డు బాగుపడపోగా, మరింత అధ్వానంగా తయారవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ డ్రైనేజీ నాలాలో తీసిన పూడిక మట్టిని తీసుకొచ్చి గుంతల్లో వేస్తుండటంతో భరింపరాని దుర్వాసన వస్తోందని బస్తీవాసులు వాపోతున్నారు. బస్తీల్లో అంతర్గత రోడ్లను నిర్మించకుండా పనికి రాని పూడిక మట్టిని వేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డును బాగు చేశామని అధికారులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి బిల్లులు పెట్టుకొని డబ్బులు దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



కొత్త రోడ్డు వేయకుండా బాక్స్ నాలా గుంతల్లో పూడిక మట్టిని పోస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరికీ పోషకాలు అందజేయాలి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న పోషకాలను ప్రతి ఒక్కరికీ అందజేయాలని కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ అధికారి రేణుక అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్‌లోని అంబేడ్కర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో కుత్బుల్లాపూర్ సెక్టార్ 15 అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లు పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ అధికారి రేణుక డాక్టర్ కిరణ్ మైలు మాట్లాడుతూ, గర్భిణులు మంచి ఆహారాన్ని తీసుకున్నప్పుడే పుట్ట బోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, ప్రభుత్వం అందజేసే ప్రతి ఒక్కటీ చిన్నారులు, గర్భిణులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగమ్మ, టీచర్లు సురేఖ, భవానీ, సునీత, శైలజ, శ్రీలక్ష్మి, సంధ్య, సంతోషి, రేణుక, పద్మ, శ్రీయాదమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రేణుక



ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న మురుగునీటి కాలువ



రోడ్డుపైనే అడ్డంగా వేసిన మట్టి

డ్రైనేజీ కాలువ పనులు పూర్తయ్యేదెన్నడో?

షాపూర్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. సూరారంలో నిర్మిస్తున్న మురుగునీటి నాలా పనులు కాంట్రాక్టర్ జాప్యంతో నెల రోజులుగా కొనసాగుతున్నాయి. ఇది ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కొన్ని సంవత్సరాలుగా పైకాలనీల నుంచి దిగువకు వచ్చే మురుగునీటితో కింది కాలనీల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అయితే ఎట్టకేలకు సమస్య పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ముందుకు వచ్చారు.

ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న మురుగునీటి నాలా పనులు జాప్యం కావడంతో వాహనదారులు, పాదచారులు త్వరగా పనులు పూరి చేయాలని కోరుతున్నారు. ఈ మురుగునీటి కాలువ పనులు పూర్తయితే కొన్నేళ్లుగా ప్రొఫెసర్ జయశంకర్ కాలనీ వాసులు సమస్య నుంచి బయటపడతారని చెప్పవచ్చు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడ ఐలయ్య

'బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం'

గాజులరామారం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి) : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరమని అఖిల భారత రాష్ట్రీయ దళిత సేవా ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య అన్నారు. గాజులరామారం డివిజన్ రోడా మిస్త్రీ నగర్‌లో బీసీ దళిత సేన ఓబీసీ కమిటీ సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే పార్టీలను బొంద పెడతామని, తెలంగాణాలో సామాజిక న్యాయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. బీసీలను చిన్న చూపు చూసే పార్టీలకు బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణ గణను జరిపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నారని; బీసీ రిజర్వేషన్‌లు 45 శాతం అమలు చేస్తే దేశానికే ఆదర్శంగా నిలుస్తారనే కుట్రతేనే పలు పార్టీల నాయుకులు అడ్డుకుంటున్నారన్నారు.

రేపే పల్స్ పోలియో

● చుక్కల మందు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి

బాలానగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న నిర్వహించే పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తయ్యాయని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. పద్మావతి, డా. శాలిని సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియజేశారు. బాలానగర్, కూకట్‌పల్లి రెండు మండలాలలో ఉన్న 51,299 మంది చిన్నారులకు(0-5సంవత్సరాల) పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 13 సబ్ సెంటర్ల పరిధిలో మొత్తం 116 పోలియో కేంద్రాలు, 2 ట్రాన్సిస్ట్ కేంద్రాలు(జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ వద్ద) ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. చుక్కల మందులు వేసే ప్రక్రియ కోసం 11 మంది రూట్ సూపర్‌వైజర్లు, ఒక మొబైల్ టీం, 146 మంది ఆశా వర్కర్లు, 55 మంది అంగన్ వాడీ సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం పల్స్ పోలియో అనంతరం సోమవారం నుంచి బుధవారం వరకు(3 రోజులు) తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కల మందులు వేయించుకోని చిన్నారులకు మందు వేస్తారని స్పష్టం చేశారు. ఈ అకాశాన్ని తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకుని పోలియో మహమ్మారిని పారదోలేందుకు సహకరించాలని కోరారు.



ముగ్గురు చైన్‌స్నాచర్ల అరెస్టు

● 7 తులాల బంగారం, 2 బైక్‌లు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): సులువుగా డబ్బులు సంపాదించాలని ఒకరు, ఇల్లు కిస్తీలు కట్టాలని మరొకరు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడి ఇంకొకరు.. సూరారం, దుండిగల్, అల్వాల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. ముగ్గురినీ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి దాదాపు 7 తులాల బంగారం, 2 ద్విచక్ర వాహనాలు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్, మేడ్చల్, పేట్‌బషీరాబాద్ ఏసీపీలు శంకర్‌రెడ్డి, బాల గంగి రెడ్డిలతో కలిసి విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, అన్నారం గ్రామానికి చెందిన మస్కూర్ అరుణ్‌కుమార్ (28) ఇల్లు నిర్మించుకునేందుకు అప్పు చేశాడు. కిస్తీలు కట్ట లేక ఇబ్బంది పడుతున్న ఇతను సులభంగా డబ్బులు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 3న మెదక్ జిల్లా మద్దూరు గ్రామానికి చెందిన ఇందిర జీడిమెట్ల బస్సు డిపో వద్ద బస్సు దిగి సూరారంలో ఉంటున్న బంధువుల ఇంటికి నడుచు కుంటూ వెళ్తుండగా, అరోరా ఫార్మా కంపెనీ వద్ద బైక్‌పై వెనుక నుంచి వచ్చిన అరుణ్‌కుమార్ ఒక్కసారిగా ఆమె మెడలో ఉన్న 3 తులాల బంగారు పుస్తెల తాడును తెంపుకొని పారిపోయాడు.

● మెదక్ జిల్లా వెలుదుర్తి గ్రామానికి చెందిన నేరేడు భూమయ్య (21) పాతనేరస్తుడు. డెలివరీ బాయ్‌గా పని చేస్తూ చింతల్‌లో ఉంటున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో స్నాచింగ్‌లకు ప్లాన్ వేశాడు. దుండిగల్ ఠాణా పరిధిలోని చర్చి గాగిల్లాపూర్‌కు చెందిన మనుశ్రీ ఈ నెల 7న నారాయణాద్రి లే-అవుట్‌లో నడుచుకుంటూ వెళ్తుండగా, నడుచుకుంటూ వచ్చిన భూమయ్య ఆమె మెడలో ఉన్న 25 గ్రాముల బంగారు పుస్తెల తాడును తెంపుకొని పారిపోయాడు.

● వికారాబాద్ జిల్లాకు చెందిన తూళ్ల నీరంజన్‌రెడ్డి (27) కొంపల్లిలో నివాసముంటూ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. బెట్టింగులకు అలవాటుపడ్డ ఇతను అవసరమైన డబ్బుల కోసం చైన్ స్నాచింగ్స్ మొదలు పెట్టాడు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చబొల్లారానికి చెందిన వృద్ధురాలు లక్ష్మమ్మ ఈనెల 7వ తేదీన నడుచుకుంటూ వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన నీరంజన్‌రెడ్డి ఆమె మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును తెంపుకొని పారిపోయాడు.

●బాధితులు ఆయా పోలీసు స్టేషన్లలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకొని తమదైన శైలిలో విచారించగా నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి 7 తులాల బంగారం, 2 ద్విచక్ర వాహనాలు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన మేడ్చల్ ఎస్ఓటీ, సీసీఎస్, సూరారం, దుండిగల్, అల్వాల్ పోలీసులను కోటిరెడ్డి అభినందించారు. విలేకరుల సమావేశంలో సూరారం సీఐ సుధీర్ కృష్ణ, అల్వాల్ సీఐ ప్రశాంత్, దుండిగల్ సీఐ సతీష్, డీఐలు, ఎస్ఓటీ, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి



పిల్లర్ గుంతలను పూడ్చివేస్తున్న ఎక్స్‌కవేటర్

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల కొరడా

దుండిగల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేటలో లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ సంస్థ స్థలంలో టీఎస్ బీపాస్ అనుమతుల పేరుతో వినాయక రియాలిటీ డెవలపర్స్ అక్రమంగా నిర్మాణాలు చేపడుతోందని మున్సిపల్, రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు శుక్రవారం రెండు పుటింగ్‌లను ఎక్స్‌కవేటర్‌తో పూడ్చి వేశారు. అయితే, ఆరు నిర్మాణాలు జరుగుతున్నా.. కేవలం రెండు నిర్మాణాల పుటింగ్‌లను మాత్రమే పూడ్చి వేయడం, పిల్లర్లను కూల్చకుండా వదిలేయడం వెనుక మతలబు ఏమిటని మండి పడుతున్నారు.



జగద్గిరిగుట్టలో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

బస్సు చార్జీల పెంపు సరికాదు: సీపీఐ

జీడిమెట్ల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపడం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ అన్నారు .పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం కొంత మంది పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. పేదలు వినియోగించుకునే ఆర్టీసీ చార్జీలను పెంచడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజలపై భారం మోపకుండా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి హరినాథ్‌రావ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, సీపీఐ నాయకులు నర్సింహారెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య, శ్రీనివాస్‌చారి, రాజు, సామెల్, యాదగిరి, నర్సింహ చంద్రకాంత్,గురప్ప,ఆశప్ప, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ ఎంఎన్ రెడ్డినగర్ నుంచి ప్రసూననగర్ మీదుగా చింతల్‌కు వెళ్లే రహదారిలో మ్యాన్‌హోల్ కప్పు పగిలి మ్యాన్‌హోల్‌లో పడి పోయింది. దీంతో ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, ప్రయాణికులు, ఆలయానికి వచ్చే భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రసూననగర్ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న ఈ మ్యాన్‌హోల్‌లో ఒక కర్రను పాతి, దానికి ట్రాఫిక్ పోల్‌ను తొడిగారు. కాగా, ఈ ప్రాంతంలో మ్యాన్‌హోళ్లపై మూతలు వేసిన కొన్ని రోజులకే శిథిలావస్థకు చేరాయని, మ్యాన్‌హోల్‌లో పడిపోతు న్నాయని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్లకు నాణ్యమైన మూతలు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

సృజనాత్మక వెలికితీతకు కళలు దోహదం

గాజులరామారం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు కళలు, క్రీడలు ఉపయోగపడతాయని యమ అర్జున అవార్డు గ్రహీత అనూష్ కుమార్ అన్నారు. గాజులరామారం తత్వా గ్లోబల్ స్కూల్లో నిర్వహించిన బాలకళ 2025 ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి 39 పాఠ శాలలకు చెందిన 2500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. విద్యార్థులకు టేబుల్ టెన్నిస్, చెస్, బాస్కెట్‌బాల్, స్కిప్పింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్న అనంతరం తత్వా గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ పావని మాట్లాడుతూ, 2025 బాలకళ ఉత్సవాలు పాఠశాల విద్యాతత్వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ శివ స్వామి , రంగధామ్, తస్నీరు ఉష, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా, పాదచారులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి ఆర్‌సీ పురం, మియాపూర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి, నార్సింగి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీసులు ఆక్రమణలను తొలగించే పనులు చేపట్టారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రధాన రహదారులు, ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతున్న ప్రాంతాల్లో అక్రమంగా నడుపుతున్న స్టాల్స్, రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు, నిర్మాణ సామగ్రిని తొలగిస్తున్నారు. వాణిజ్య సంస్థలు, దుకాణదారులు రోడ్డు మీద వస్తువులు పెట్టడం, ఫుట్‌పాత్‌ను ఆక్రమించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌కు వచ్చే ప్రధాన రహదారుల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్యలు తీవ్ర కావడంతో రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేసి ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. రోడ్ల వెంబడి ఆక్రమణలతోనే తరచూ రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిలిచిపోవడానికి కారణాలవుతున్నాయని, ఇకపై ఆక్రమణలను సహించబోమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఐటీ కారిడార్‌లో తరచూ ఆక్రమణలపై తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆక్రమణలపై ప్రజల నుంచి సమాచారం అందితే తక్షణమే చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.